# సమాధి

'కే. సభా'

[పుష్పసమాధిపై పూలచెట్టులో విరిసిపోయిన పుష్పానికి యీ పుష్పాన్ని అంకితం యిస్తున్నాను. నేనిపుడొక అభాగ్యజీవి జీవితాన్ని చిత్రించటానికి వుపక్రమిస్తున్నాను. ఆమె సమాధి వాలునీడలో నేను కలాన్ని ఆడిస్తున్నాను. నా కలాన్నికందని ఆమె జీవిత రహస్యాలు యేవీలేవవి నా నమ్మకం. ఎంచేతనంటే ఆమె జీవితమంతా నా కళ్ళముందే గడిపేసింది.]

★

నాకు తొలిసారిగా పదేళ్లమాట స్ఫురణకొస్తోంది. అప్పుడు నా యీడు పదిసంవత్సరాలుంపై. పుష్ప నాలుగేళ్ళ పసిపాప. పేటకు తిరుణాళ్ళకెడుతూ ఆమెను వీపుమీద యెక్కించుకున్నాను. మావాళ్ళు కిందపడేస్తావురా ఆమెను అని అడిగితే పరిగెత్తాను వంకర తిరుగుడులో కావాలి పరుగెత్తాను వేగంగా, ఒరేయ్ రమా అని మావాళ్ళంతా అరుస్తూంటే వెనుదిరిగిచూచి పుష్పను పడేశాను. పుష్పకి దెబ్బతగిలింది నాకూ తగిలింది. పుష్ప మాత్రం ఏడ్చింది. మళ్ళీ ఒక కొయ్యబొమ్మను తెచ్చాక యేడవడం మానుకుంది.

మాయింటిముందే పుష్పవాళ్లు కాపురముండేది. వాళ్లకూటం విశాలంగా వుండేది. నేను గుఱ్ఱంలా, నాలుగు కాళ్ళతో నడుస్తూంటే పుష్ప నాపై నుంచొని రౌతులా అదిలించేది. అవి ఆనందమయ దినాలు. అప్పుడు మేం పసిబిడ్డలం, మాకు సర్వస్వతంత్రాలూ వుండేవి.

రెండేళ్లు గడిచాక పుష్ప బడిలో అడుగెట్టింది. నేనెప్పుడూ పుష్పను కనిపెట్టుకూర్చొని వుండేవాణ్ణి. మా బడి సెలవులొచ్చాయి, అప్పుడు కాంగ్రెస్సు అంటే దేశమంతా గొప్ప అలజడిగా వుంది ఓట్లుకోసం. ఎన్నో ప్రచారాలు జరుగుతున్నై. మేమంతాకూడా అందరిలాగానే జేజేలు కొట్టేవాళ్ళం. నరసింహం అని మా చిన్నన్న కొడుకు వుండేవాడు. ఓట్ ఫార్ అని ఆతడంటే. మేము కాంగ్రెస్స అనేవాళ్ళం. ఏకకంఠంతో ఎలుగెత్తి అరిచేవాళ్ళం. వీధువెంబడి పరుగెత్తేవాళ్ళం.

ఎలక్షన్సు అయిపోయినై. కాంగ్రెసుకు దిగ్విజయం కలిగింది. మేం మాత్రం అప్పుడప్పుడూ కాంగ్రెసు ఆట ఆడుకొనేవాళ్ళం. గాంధీ ఆటంటే అందరికీ సరదాగానే వుండేది. మేమందరం చేరి పుష్పకి పెద్ద తలపాగా చుట్టేవాళ్ళం. ఆమె కిటికీ వద్ద కూచుంటుంది. కడపదగ్గర ఒకడు కాగితాల్ని చింపి యిస్తుంటాడు. లోపల కాగితంముక్కను వేసి రావాలి. కాగితం పుష్ప ఎస్ అంటుంది, లేకుంటే నో అంటుంది. ఓటులన్నీ మేమే యెంచేవాళ్ళం. కాంగ్రెస్సుకు మాత్రం తక్కువరాకుండా చూచుకునే వాళ్లం. ఇవన్నీ చిన్ననాటి విషయాలు. పుష్ప చేష్టలన్నీ రాయాలీ అంటే, మరో రామాయణం తయారౌతోంది.

మళ్ళీల్నిద్దర్నీ చదువుకోటానికి పట్నానికి పంపారు. అప్పుడు పుష్ప వయస్సు పదకొండేళ్లు, ఫస్టుఫారం చదువుతోంది. నేను మెట్రిక్యులేషన్ చదువుతున్నాను. మేం యిద్దరం వారానికోమారు కలుసుకొనేవాళ్ళం. ఆమెకు చాలా నిబంధనలుండేయి. వాళ్ళ హెడ్ మిస్ట్రిస్ ఆడపిల్లల్ని చాలా క్రూరంగా హింసించేది. పాపం వాళ్లు అలానే కుమిలిపొయ్యేవాళ్లు. మగ పురుగంటే ఆమెకు ప్రాణం. కానీ ఆమె స్టూడెంట్సుకు మాత్రం వ్యతిరేకిస్తోంది. ఆ అమ్మాయిలంతా ఆమెను తిట్టుకునేవాళ్లు.

ఓ నాడు ట్రాములోనుండి దిగాను. హాస్టల్ తలుపు తెరచివుండటంచే లోని కెళ్ళటానికి వీలు చిక్కింది. పుష్ప ఓ చేతిరుమాలుపై పూలుకుట్టుతూ వుంది. నేను వెళ్ళిందే పలుకరించాను. నా ఎలుగు విని అందరూ గబగబా వచ్చి చుట్టుముట్టేశారు.

నన్ను తినేస్తారనిపించింది. అందరిదృష్టీ నా వేపే, నాకు సిగ్గేసింది. అందరి మధ్యలో పుష్పతో యేం మాట్లాడను? వచ్చేశాను. నేను వీధిలో నడుస్తూ వాళ్ల మిద్దవేపు తిరిగిచూచాను. వాళ్లు నా వేపే చూస్తున్నారు. నాకు నవ్వొచ్చింది. అయ్యో పాపం అనిపించింది మళ్ళీ.

నాలుగుదినాలు గడిచాక కబురొచ్చింది. పుష్పవాళ్ళ నాన్న సత్యాగ్రహం చేశాడని జైల్లో పెట్టటంచే పుష్ప యింటికెళ్ళిందని. నా హృదయం చాలా బాధపడింది. పుష్ప చదువు చెడిపోయినందుకు చింతించాను.

దసరా సెలవుల్లో ఇంటికెళ్ళాను. పుష్ప తన యింటి పరిస్థితులన్నీ చెప్పుకొచ్చింది. వాళ్ళ చిన మావయ్య ప్రవర్తనలుగూడా కొద్దిగా చెప్పింది. అతడి అవివేకానికిద్దరం నవ్వుకున్నాం.

పుష్ప వాళ్ళ ప్రక్కింటిలో వుండే సోము నా స్నేహితుడు. అతడి మూలంగా నాకు ఉత్తరాలు అందదేయమన్నాను. నేనుకూడా అతనికే వుత్తరం రాస్తానన్నాను. ఆమె, అలానే చేస్తూ వచ్చింది. ఆమె ఉత్తరాలు చదువుకొని పరవశుడయ్యేవాణ్ణి. ఆమె యెక్కువగా చదువుకోకపోయినా మనస్సులోకి భావాలు తెలువరిస్తుండేది, అయినా ఆ భావాల్ని రాతిలో పెట్టటానికి తగిన భాష, ఆమెకు అందుబాటులో లేకపోవటంవల్లా ఆ లేఖలు నేను మాత్రం అర్థంచేసుకొనేవాణ్ణి. ఆమె రాసిన ఉత్తరాలు యింకా నా అలమరలో [illegible] పోతున్నై.

వాళ్ల నాన్న విడుదలదినం పుష్ప పట్టణానికొచ్చింది. అప్పుడామె నిజంగా పుష్పంలా వికసించింది. ఆమె ముఖపద్మంలో యెన్నో కాంతి వెల్లువలు పుట్టుకొచ్చినై. ఆమె నయనాల్లో ఏదో అపూర్వశోభ వుదయించింది. ఆమెను చూస్తుంటే ఆకలి దప్పి వుండటంలేదు. అన్నిటికంటే ఆమె పెదిమలు నన్నెక్కువగా ఆకర్షించేయి. అవి చిగురుటాకులకంటే మృదువుగా రోజా కాంతి కంటే ప్రకాశంగా వుండేవి.

మీ మిల్లు స్టోరు పరికరాలన్నింటికీ

సేల్ సర్వీస్ కంపెనీ (రిజిష్టర్డ్)

వీరికి వ్రాయండి.

రైసుమిల్లు భాగాలు, ఆయిల్ మిల్లు పరికరాలు, పోలీలు,
రింగ్ ఆయిల్ బేరింగు, లూబ్రికేటర్లు, బాల్
బేరింగు బ్రాకెట్సు, బెల్టు పంచర్లు,
ఇతర ఇంజనీరింగు పనిముట్లు.

ఆఫీసు :

32, BRANDETH ROAD, LAHORE.

ఆమె సరిగ్గా నా పొడుగే వుంటుంది. ఆ దినం రెండుకో ఆమె నన్ను అప్యాయంగా చూచింది. ఆదివరకు చూచిన చూపుల్లో కంటే యీ చూపుల్లో ఏదో ఒ గాఢరహస్యం, ఒక విలువ కలిగిన సందేశం ఇమిడివుంటుందని నేను గ్రహించుకోగలిగాను.

నాలుగుమాసాలు గడచివుంటుందనుకుంటాను. వాళ్ళ నాన్నగారు ఏదో వ్యవసాయ పనిముట్లకోసం నన్ను అగ్రికల్చరల్ డైరెక్టర్ వద్దకి తీసికెళ్ళేడు, ఆ నాడు మాటల సందడిలో పుష్ప పెళ్ళివిషయం గూడా చెప్పాడు. ఇంకా వరుడు నిర్ధారణ కాలేదన్నాడంతే.

నాకు సెలవలు కావటంచే యింటికెళ్లాను. ఆ నాడు పుష్ప మా యింటి ముంగిట్లో ఓ తెలుగు పత్రిక చదువుతూ కూచోంది. నన్ను చూచిందే కబర్దార్ అని హెచ్చరించింది. నేను తెసులుకున్నాను. పదిరోజుల క్రితమే ఆ పత్రికలో నేను కబర్దార్ అని వ్యాసం రాశాను. ఆ దినాలన్నీ సంతోషంలోనే కరిగిపోయినై.

పట్నానికెళ్లాప పుష్ప నాన్నే స్వయంగా వుత్తరం రాశాడు. అందులో పుష్పను పెళ్లాడమనే కోరాడు. సోముగూడా రాశాడు. పుష్ప వుత్తరం గూడా సోము పంపాడు. నేను ఆ దినం పొందిన ఆనందం ఇక నా జీవితంలో లేదనే చెప్పాలి. అవే నా జీవితానికి అమృత గడియలు. వెలుగు క్షణాలు ఆమె కౌగిలి సుఖమే అమర సుఖమురా అని పిచ్చి పిచ్చిగా పాడుకున్నాడు.

పరిస్థితులన్నీ తారుమారైనై. కోరికల పునాదులతో నిర్మించుకున్న ఆకాశహార్మ్యాలు ముక్కలై చెక్కలై రాలిపోయినై. భారతదేశజ్యోతి బాపూజీకి చీకటికొట్లో బంధించిన పశుబలానికి, అసమ్మతిని తెలిపిన సోదరులను అనుసరించినందుకు, నా హస్తాలను శృంఖలాలు అలంకరించినై. పుష్పంలోని మకరందాన్ని గ్రోలటానికి వువ్విళ్ళూరుంటే నేను, నా రక్తాన్నే నిరంకుశం ప్రేమతో పెంచు


# మీరు మా షాపుకి

* వచ్చినా సరే.........

* వ్రాసినా సరే.........

● రైసుమిల్లు భాగాలు, ● ఫ్లోర్ మిల్లులు, ● పైప్ ఫిట్టింగులు,

● ఆయిల్ మిల్లు భాగాలు, ● ఇంజనీరింగ్ పరికరాలు

[ అంతేకాకుండా ]

సాయంసమయ సౌందర్య సామగ్రి } తలనూనెలు, స్నో, క్రీములు, ఫేసుపౌడర్లు

మొదలైనవాటికోసం వ్రాయండి.

**M/S. I. S. R. IYENGAR & CO.,**

***1/40, Linga Chetty St., :: G. T., MADRAS.***

కున్న, దోమలకు పంచిపెట్టాల్సిన దౌర్భాగ్యస్థితి యేర్పడింది.

వికసించి వాసనలు గురిసి సౌరభ్యం పొంగుతుంటే పిరుల్ని చూచి, ఏ తుమ్మెదమాత్రం వూరుకొంటుంది? అవి నా జీవితానికి విషయగడియలు కాకుంటే నా మిత్రుడే నాకు శత్రువవుతాడూ?

బంధిఖానాలో వుకిడగానే పుష్పకు సోముకు పెళ్ళి అని చెవిలో పడింది. నా గుండెకాయను ఉక్కుగదతో చితుకొట్టినట్టయింది. ఏమీ చేయలేకపోయాను. నన్ను నేనే నిందించుకున్నాను. సోము హృదయకౌతిన్యానికి చీదరించుకున్నాను. కానీ ఆ వార్తను పూర్తిగా నమ్మలేకపోయాను.

మూడుమాసాల క్రితం నన్ను పంజరంనుండి విడిపించారు. యీ వూరికి వచ్చాను. పుష్ప పుష్పంలా నవ్వుతూ స్వాగతమిస్తుందనుకున్నా, పుష్ప మాత్రం యెదురైంది. సజీవంతో కాదు. వాడిపోయి నలిగిపోయి యెండిపోయి జీవాలు విడిచిన పుష్ప యెదురైంది. అట్టే తిరుక్కున్నాను. అందరితోపాటు నేనూ పిడికెడు మట్టివేశాను. పుష్ప మట్టిలో పూడిపోయింది.

సోయి నన్నుచూచి కళ్ళల్లో నీళ్ళు పెట్టుకున్నాడు. పుష్ప పవిత్రంగానే మరణించిందని ఒక్కముక్క మాత్రము అనగలిగాడు. అతన్ని జూస్తే జాలివేసింది.

పుష్ప యీ సమాధిలోపలే వుంది. ఆమె హృదయఫలకంమీదనే ఆమె పవిత్రగాథను నా కలంతో లిఖిస్తాను, లిఖించాను.

రోజూ సోముగూడా యీ సమాధిని చూచిపోతుంటాడు. నేనూ వస్తుంటాను. సోము మారుపెళ్ళి నిరాకరించాట్ట. నా హృదయంలో పుష్ప కిచ్చిన స్థానం అట్టే వుంది. అది తొలగటంలేదు. పుష్ప నా కళ్ళముందే మొక్కదొడిగి వికసించి పుష్ప లీల ఐంది. నా కళ్ళముందే పుష్ప ఈ సమాధిలో ముకుళించింది. ఆ ప్రేమమూర్తికి నేనేమీ సమర్పించలేకపోయాను కారణం ??


కె. ఎల్. వి. వసంత

నటించిన

## భక్తహనుమాన్

★ చెల్లప్ప ★ మహాలింగం ★ కాళి యన్, రత్నం ★ రాజకాంతం మరితరులు.

ప్రస్తుతం సికిందరాబాద్‌లో ప్రజలు విరగబడి చూస్తున్నారు.

మైసూరు. సౌత్ కెనరా, ఆంధ్రా, దత్తమండలాలు, నైజామ్, బొంబాయిరాజధాని, ఉత్తరహిందూస్థాన్‌కి హక్కులుగల చిత్రం.

## కున్ వారా బాప్

(హిందీ)

(మైసూరు, ఆంధ్రా, దత్తమండలాలకు)

*Contact with:*

**PRABHA PICTURES,**

Gandhinagar : : Bangalore City.